# జమిలీగా ఆర్థిక, సామాజిక పోరాటాలు

## సమాజ మార్పునకు అవి రెండు కాళ్లలాంటివి // ఏది వెనుకపట్టు పట్టినా లక్ష్యం నెరవేరదు

**నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్**

భారతదేశంలో సోషలిస్టు సమాజ స్థాపన కోసం ఆర్థిక, సామాజిక పోరాటాలు జమిలీగా జరగాలని సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం అభిప్రాయపడ్డారు. సమాజ మార్పునకు ఆ రెండు పోరాటాలు రెండు కాళ్లలాంటివని అన్నారు. ఆ రెండింటిలో ఏది వెనుకపట్టు పట్టినా కమ్యూనిస్టులు అనుకున్న లక్ష్యం నెరవేరదని స్పష్టం చేశారు. ఆర్థిక పోరాటాలకు రాజకీయ చైతన్యం తోడవ్వాలన్నారు. అది కుల చైతన్యాన్ని దాటి సమాజ సమూల మార్పు దిశగా ముందుకు సాగాలని చెప్పారు. తరతరాలుగా కొనసాగుతూ… నరనరనా జీర్ణించుకుపోయిన కులధర్మం సమాజంలో ఒక నియమంగా చెలామణి అవుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. వర్గ పోరాటాలను కులం అడ్డుకుంటోందని చెప్పారు. శనివారం హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో 'కుల నిర్మూలన మార్క్సిస్టు అవగాహన' అనే అంశంపై వెబినార్ జరిగింది. దీనికి ఎస్వీకే మేనేజింగ్ కమిటీ కార్యదర్శి ఎస్ వినయకుమార్ సమన్వయకర్తగా వ్యవహరించారు. ఈ సందర్భంగా తమ్మినేని మాట్లాడుతూ దేశంలో పాలకవర్గాల సిద్ధాంతాలే ప్రజల భావాలుగా చెలామణి అవుతున్నాయన్నారు. కుల ధర్మం పాటించే వారు కూడా ఎవ్వరు ఎక్కడ ఉండాలో అక్కడే ఉండాలనే విధంగా నాటుకుపోయిందన్నారు. దేశంలో కులం (బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్య, శూద్రులు) నిచ్చెన మెట్ల మాదిరిగా ఉందన్నారు. ప్రతికులానికి సామాజికి హోదా ఉందని తెలిపారు. ఈ విధానమే దోపిడీకి గురవుతున్న వర్గాలు ఐక్యం కాకుండా అడ్డుకుంటుందని చెప్పారు. శ్రమ చేసే వారు అక్కడికే పరిమితం కావడం, చదువు, సాంకేతికత, అభివృద్ధికి దూరంగా ఉండటంతో కొన్ని కులాలకు వాటిపై పెత్తనం పెరిగిపోతోందన్నారు. సమాజంలో నెలకొన్న అంతరాలతో కొన్ని కులాలు పూర్తిగా

వెనుకబాటుకు గురవుతున్నాయన్నారు. ఆర్థిక అస మానతలు తొలగిపోతేనే కుల నిర్మూలన జరుగు తుందన్న భావన ఆచరణలో సాధ్యం కాలేదన్నారు. ఆధిపత్యం భావజాలాన్ని ధిక్కరించాలనన్నారు. దేశంలో సోషలిజం రావాలంటే, శ్రామికవర్గాల ఐక్యత ముఖ్యమని, దీన్ని కులం అడ్డుకుంటుందనితెలిపారు. పెట్టుబడిదారీ వ్యవస్థలో భారీ పరిశ్రమలు రావడం ద్వారా కులం పోతుందని భావించినా, కొన్ని మార్పులు వచ్చాయో తప్ప కుల నిర్మూలన జరగలేదని చెప్పారు. మరోవైపు హిందువులంతా ఒక్కటేనంటూ బీజేపీ ప్రచారం చేస్తూ తమ రాజకీయ సంకల్పం నెరవేర్చుకునే ప్రయత్నం చేస్తున్నదని విమర్శించారు. హిందువులంతా ఒక్కటే అయినప్పుడు బలహీనవర్గాల పిల్లలను ఎందుకు పెళ్లిళ్లు చేసుకోవడం లేదని ప్రశ్నించారు. బీజేపీ తమ మతోన్మాదం, కులోన్మాదం ద్వారా మనుధర్మాన్ని కొనసాగిస్తోందని విమర్శించారు. దీంతో పేదలు, దళితులు, గిరిజనులు, బడుగువర్గాలు ఏకతాటిపైకి రాకుండా అడ్డుపడుతున్నదని చెప్పారు. దేశంలో దళిత, గిరిజనులపై దాడులు, ధౌర్జన్యాలు, లైంగికదాడులు పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. వీటికి వ్యతిరేకంగా పోరాటాలు పెరుగుతున్నా యన్నారు. కానీ ఆర్థిక పోరాటాలకు పరిమితం కావడంతో సామాజిక వివక్షను ఎదుర్కొంటున్న పేదలు, దళితులు, గిరిజనులు దూరమయ్యారని తెలిపారు. భూమి కోసం, ఇంటి స్థలాల, ఉద్యోగ, ఉపాధి కోసం జరుగుతున్న పోరాటాల్లో దళితులు కలిసి వస్తున్నా… వారిని కులం మాత్రం వదలడం లేదని చెప్పారు. దీంతో ఎక్కువ మంది అస్థిత్వ వాదా ఉద్యమాల వైపు మొగ్గుచూపుతున్నారని వివరించారు. సామాజిక వివక్ష, కులనిర్మూలన కోసం అంబేద్కర్ జీవితాంతం పోరాటం చేశారని కొనియాడారు. దళితజన ఉద్ధరణ కోసం ఆయన అనేక ఉద్యమాలు నిర్వహించారని తెలిపారు. మతం మారినా, కులాంతరవివాహాలు చేసుకుంటున్నా సహపంక్తి భోజనాలు చేస్తున్నా…బౌద్ధమతం స్వీకరించినా, క్రైస్తవుల్లో కలిసినా… కుల నిర్మూలన జరగడం లేదన్నారు. ఆర్థిక, సామాజిక పోరాటాల కలయికతోనే కుల నిర్మూలన అంతమవుతుందనే మార్క్సిస్టు ఆలోచన విధానంతో ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు.

### ఆర్థిక పోరాటాలకు రాజకీయ చైతన్యం తోడవ్వాలి
### సమాజంలో ఒక నియమంగా చెలామణి అవుతున్న కులధర్మం
### వర్గ పోరాటాలకు అది అడ్డుగోడ : ఎస్వీకే వెబినార్‌లో సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని

---

# పెన్షన్ బిక్ష కాదు

## రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ, కార్మిక, కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్, స్కీమ్ వర్కర్లకు పీఆర్సీ వర్తింపజేయాలి : తెలంగాణ మున్సిపల్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు పాలడుగు భాస్కర్

**నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్**

పీఆర్సీ అనేది ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్, కార్మికులకు ప్రభుత్వాలు పెట్టే భిక్ష కాదని తెలంగాణ మున్సిపల్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు పాలడుగు భాస్కర్ తెలిపారు. 'రాష్ట్ర ప్రభుత్వఉద్యోగ, కార్మిక, కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్, స్కీమ్ వర్కర్లకు పీఆర్సీ వర్తింపజేసి, ఇతర సమస్యలు పరిష్కరించాలనే డిమాండ్‌పై ఈ నెల 9న హైదరాబాద్‌లో నిర్వహించనున్న రాష్ట్ర సదస్సు' పోస్టర్‌ను సీఐటీయూ రాష్ట్ర కార్యాలయంలో శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా భాస్కర్ మాట్లాడుతూ పెరుగుతున్న అవసరాలు, జీవన వ్యయానికి అనుగుణంగా ఉద్యోగులు తమ శ్రమకు తగ్గ ఫలితాన్ని పొందే చట్టబద్ధమైన హక్కు వేతన సవరణని తెలిపారు. ప్రతి ఐదేండ్లకొకసారి సకాలంలో జరగాలనీ, కానీ పీఆర్సీ కాలపరిమితి ముగిసి మూడేండ్ల మూడు నెల్లు గడిచినా రాష్ట్ర ప్రభుత్వం పిఆర్సీ ప్రకటించకుండా రెండు డీఏలతో చేతులు దులుపుకున్నదని విమర్శించారు . పైగా పెన్షనర్ల పెండింగ్ డబ్బులు, రిటైర్మెంట్ బెనిఫిట్స్, జీపిఎఫ్ బకాయిలు, కమ్యూటేషన్ బకాయిలు, మెడికల్ రీయింబర్స్‌మెంట్ బిల్లులు, కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్, స్కీం వర్కర్లు, ఎన్ఎంఆర్, డైలీవేజ్, ఫుల్‌టైమ్, పార్ట్‌టై కార్మికుల సమస్యల ఊసెత్తకపోవడం బాధ్యతారాహిత్యం అని విమర్శించారు. మెడికల్ అండ్ హెల్త్ యూనియన్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు భూపాల్ మాట్లాడుతూ 2026 జూన్ నెలలోపు పీఆర్సీ, హెల్త్ కార్డుల సమస్య పరిష్కరిస్తామని చెప్పిన మాటకు విరుద్ధంగా ప్రభుత్వం వ్యవహరిస్తున్నదని తెలిపారు. పీఆర్సీ ఎప్పుడిచ్చినా ఎరియర్స్ చెల్లిస్తాం కదా! అని అంటున్నదనీ, కానీ ఇతర నాన్ పర్మినెంట్ కార్మికుల ఎరియర్స్ పరిస్థితి ఏమిటి? అని ప్రశ్నించారు. ఈ కాలంలో ఉద్యోగ సంఘాల నాయకులతో జరిపిన చర్చల సందర్భంగా అధికారులు బాధ్యతారహితంగా వ్యవహరించారని తెలిపారు.అంగన్వాడీ టీచర్స్అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి. జయలక్ష్మి మాట్లాడుతూ స్కీం వర్కర్లకు కాంగ్రెస్ ఎన్నికల హామీలో కూడా జీత భత్యాలు పెంచుతామని హామీ ఇచ్చిందని గుర్తు చేశారు. స్కీమ్ వర్కర్ల గౌరవ వేతనం ,పారితోషికాలు తక్కువగా ఉండటం వల్ల మొదటి పీఆర్సీలో 30 శాతంతో పెరిగిన వేతనాలు కూడా నామమాత్రమేనని తెలిపారు.కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు జె. వెంకటేష్, ఉపాధ్యక్షులు ఎం. పద్మశ్రీలు మాట్లాడుతూ కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్, స్కీమ్ వర్కర్స్, నాన్ రెగ్యులర్ ఉద్యోగులకు జెఏసీ నాయకత్వం డిమాండ్ చేస్తున్న విధంగా నెలకు రూ.30వేలు మినిమమ్ వేజ్ నిర్ణయించి వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు.మధ్యాహ్న భోజన పథకం , ఐకేపీవీఓఏ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్వీ రమ మాట్లాడుతూ ప్రస్తుతం కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్, సీపీఎస్ ఉద్యోగులు, రాష్ట్ర కార్పొరేషన్ ఉద్యోగులు, స్థానిక సంస్థలు, యూనివర్సిటీ ఉద్యోగులతో పాటు స్కీమ్ వర్కర్లు కూడా పీఆర్సీతో సంబంధం ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వీరి సమస్యలకు కూడా ప్రాధాన్యతనిచ్చి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో వై. సోమన్న, ఎం. దశరథ్, ఆర్. రాజు తదితరులు పాల్గొన్నారు.

---

# జంతర్ మంతర్‌లో మరో 'రియా అహిర్'

## నిరసనకారులను తీసుకెళ్తున్న పోలీసు బస్సును అడ్డుకున్న యువతి

### బస్సు ముందు చేతులు పెట్టి కదలకుండా నిల్చున్న వైనం
### సోషల్ మీడియాలో వైరల్‌గా మారిన వీడియో

న్యూఢిల్లీ : చీఫ్ ఎలక్షన్ కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలంటూ ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద భారీ నిరసన జరిగింది. ఈ ఆందోళనలో వేలాది మంది పాల్గొన్నారు. పోలీసులు పలువురు నిరసనకారులను అదుపులోకి తీసుకుని బస్సుల్లో తరలిస్తుండగా.. ఓ యువతి ఒక్కసారిగా ఓ పోలీసు బస్సుకు ఎదురుగా నిలబడింది. బస్సు ముందుభాగంపై చేయి పెట్టి.. పక్కకు తప్పుకోవాలని పోలీసులు పదేపదే కోరినా ఆమె కదలకుండా అక్కడే నిల్చుంది. చుట్టూ ఉన్న ఇతర నిరసనకారులు ఆమెకు మద్దతుగా నిలిచారు. ఈ దృశ్యానికి సంబంధించిన వీడియో సామాజిక మాధ్యమాల్లో వేగంగా వైరల్ అయింది.

**దాదాపు వెయ్యి మంది అదుపులోకి..**

జంతర్ మంతర్ వద్ద జరిగిన నిరసన ఉద్రిక్తంగా మారడంతో ఢిల్లీ పోలీసులు దాదాపు వెయ్యి మందిని అదుపులోకి తీసుకున్నారు. వారిలో ఆప్ ఢిల్లీ అధ్యక్షుడు సౌరభ్ భరద్వాజ్, మాజీ ముఖ్యమంత్రి అతిశీ కూడా ఉన్నారు. ఈ పరిస్థితుల మధ్యే నిరసనకారులను తరలిస్తున్న పోలీసు బస్సుకు యువతి అడ్డుగా నిలిచిన ఘటన చోటుచేసుకుంది. వివాదస్పద సర్‌లో అవకతవకలు, పెద్ద సంఖ్యలో ఓటర్ల పేర్ల తొలగింపుపై ఆందోళన వ్యక్తం చేస్తూ ప్రతిపక్ష పార్టీలు సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామాను డిమాండ్ చేస్తున్నాయి. దేశవ్యాప్తంగా సర్ ప్రక్రియలో భాగంగా ముసాయిదా ఓటర్ల జాబితాల నుంచి సుమారు 13.3 కోట్ల పేర్లు తొలగించినట్టు కథనాలు వెలువడిన విషయం విదితమే.

**'రియా అహిర్'ను గుర్తుచేస్తూ..**

ఈ యువతి చేసిన పనిని చూసిన పలువురు నెటిజన్లు సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారు. ముంబయికి చెందిన మోడల్, థియేటర్ నటి రియా అహిర్‌తో ఆమెను పోల్చారు. 'ఢిల్లీలో మరో రియా అహిర్' అంటూ పోస్టులు పెట్టారు. యువతి ధైర్యాన్ని పలువురు ప్రశంసించారు. కొత్త తరం యువత అన్యాయంగా భావించిన విషయాలపై వెనక్కి తగ్గడం లేదంటూ వ్యాఖ్యానించారు.

---

## 70 వేల మంది కొత్త ఉద్యోగులకు పీఆర్సీ వర్తింపజేయాలి

### ఎంపీ వేంనరేందర్‌రెడ్డికి టీడీబీజీటీఏ వినతి

**నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్**

రాష్ట్రంలో 70 వేల మంది కొత్త ఉద్యోగులకు పూర్తిస్థాయి పీఆర్సీ, ఫిట్‌మెంట్‌ను వర్తింపజేయాలని తెలంగాణ డీఎడ్, బీఎడ్ ప్రభుత్వ ఉపాధ్యాయుల సంఘం (టీడీబీజీటీఏ) కోరింది. ఈ మేరకు ఎంపీ వేం నరేందర్‌రెడ్డి, పీఆర్సీ కమిషన్ చైర్మెన్ శివశంకర్, ఎమ్మెల్యే యశస్విరెడ్డిని శనివారం హైదరాబాద్‌లో ఆ సంఘం నాయకులు వేర్వేరుగా కలిసి వినతిపత్రాలను అందజేశారు. కాంగ్రెస్ హయాంలో నియామకమైన సుమారు 70 వేల మంది ప్రభుత్వ ఉద్యోగులకు పీఆర్సీ, ఫిట్‌మెంట్‌ను అందించేలా చూడాలని కోరారు. దీనికి వేం నరేందర్‌రెడ్డి సానుకూలంగా స్పందించారని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృష్టికి ఈ అంశాన్ని తీసుకెళ్తానని హామీ ఇచ్చారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో టీడీబీజీటీఏ రాష్ట్ర నేతలు రావుల రామ్మోహన్‌రెడ్డి, వెంకట రమణాచారి, రాజేశ్, హరీశ్, చంద్రశేఖర్‌రెడ్డి, మహమ్మద్ ఇర్ఫాన్ తదితరులు పాల్గొన్నారు.

---

# రేవంత్‌రెడ్డి కుటుంబ కుంభకోణాల విలువ రూ.50 వేల కోట్లు

## ఇవి తప్పని నిరూపిస్తే బహిరంగ క్షమాపణ చెప్తా : బీఆర్ఎస్ నేత మన్నె క్రిశాంక్

**నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్**

మెడికోవర్ హాస్పిటల్స్, మాక్స్ బీఎన్ ఫార్మా, మైండ్ వాల్ కన్‌స్ట్రక్షన్స్, శోదా కన్‌స్ట్రక్షన్స్, స్వచ్ బయో, టెసెరాక్ట్ అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ పేరుతో సీఎం రేవంత్‌రెడ్డి కుటుంబ కుంభకోణాల విలువ రూ.50 వేల కోట్లని బీఆర్ఎస్ నేత మన్నె క్రిశాంక్ ఆరోపించారు. వీటికి సంబంధించిన అన్ని ఆధారాలనూ ఈడీకి, మల్లికార్జున ఖర్గేకు, ప్రధాని కార్యాలయానికి, రాష్ట్రపతి కార్యాలయానికి, ప్రతిపక్ష నాయకులకు పంపిస్తానని చెప్పారు. శనివారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ మెడికోవర్ హాస్పిటల్స్, మాక్స్ బీఎన్ ఫార్మా, మైండ్ వాల్ కన్‌స్ట్రక్షన్స్‌లో ఎందుకు దుంప శిరీష డైరెక్టర్‌గా ఉన్నారని ప్రశ్నించారు. ఈ కుంభకోణాలపై విచారణకు సీఎం రేవంత్‌రెడ్డి సిద్ధమా?అని డిమాండ్ చేశారు. మెడికోవర్ ఆస్పత్రిలో దుంప శిరీష పేరిట బినామీ పెట్టుబడులు పెట్టి రూ.13 వేల కోట్లకు ఆ ఆస్పత్రిని రేవంత్‌రెడ్డి అమ్మేశారని అన్నారు. మాక్స్ బీఎన్ ఫార్మా కంపెనీలో ప్రధాన డైరెక్టర్లు రేవంత్‌రెడ్డి అల్లుడు సత్యనారాయణ, దుంప శిరీష అని వివరించారు. మెడికోవర్ ఆస్పత్రిలో ప్రధాన షేర్‌హోల్డర్ దుంప శిరీష ఉన్నారని చెప్పారు. రేవంత్‌రెడ్డి కూతురు నైమిష నిర్మించే నిర్మిస్తున్న స్కూల్‌లో కూడా శిరీష భాగస్వామిగా ఉన్నారని వివరించారు. రేవంత్‌రెడ్డి, ఆయన కుటుంబ సభ్యుల వ్యాపారాలపై కేంద్ర ప్రభుత్వం విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు.

---

## ఓయూకు ఎన్ని కోట్లు ఖర్చు చేశారో శ్వేతపత్రం ప్రకటించాలి

### కార్పొరేషన్ మాజీ చైర్మెన్ చిరుమళ్ల రాకేశ్‌కుమార్

**నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్**

ఓయూ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ఎన్ని రూ.కోట్లు ఖర్చు చేసిందో శ్వేతపత్రం విడుదల చేయాలని కార్పొరేషన్ మాజీ చైర్మెన్ చిరుమళ్ల రాకేశ్‌కుమార్ డిమాండ్ చేశారు. శనివారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ ఓయూకు రూ.వెయ్యి కోట్లు ఇస్తామని గతేడాది డిసెంబర్‌లో సీఎం చెప్పారని గుర్తు చేశారు. మహిళా వర్సిటీకి రూ.500 కోట్లు మంజూరు చేసినట్టు ప్రకటించారని అన్నారు. కానీ ఐదు పైసలు కూడా ఇవ్వకుండా కాగితాల్లోనే నిధులను పెట్టారని విమర్శించారు. వర్సిటీలకు పేర్లు పెట్టడం తప్ప చేసిందేమీ లేదని చెప్పారు. పాలిటెక్నిక్ కాలేజీల తరహాలోనే ఓయూ ఏమవుతుందోనన్న భయం ఉందన్నారు. ఎఫ్‌డీల వడ్డీలతో జీతాలు ఇవ్వాల్సిన పరిస్థితి తలెత్తిందని అన్నారు.

---

**B. PHARMACY ADMISSION NOTIFICATION Category B and Foreign National Quota**

Applications are invited as per rules of Govt. of Telangana in force for 30% 'B' category quota and Foreign National Quota for admission into 1st year B. Pharmacy courses for the year 2026-27 in the following Christian Minority Institution. Admissions will be done on merit basis as per the rules of Government of Telangana

| | | |
|---|---|---|
| St. Mary's Group of Institutions Hyderabad | Category B | 30 |
| | Foreign National | 5 |

(Autonomous Institution, NAAC A Grade, Approved by PCI, permitted by Govt. of Telangana and affiliated to J.N.T. University Hyderabad),
Near Ramoji Film City, Behind Mount Opera, Deshmukhi (V), Pochampally (M), Yadadri Bhongir Dt, Batasingaram (V), Hayathnagar (M), R.R. Dist., Under HMDA, Greater Hyderabad - 508284

Applications and details of submission are available at the college and in www.smgoih.org Tuition Fee: Rs.60,000/-

Last date for submission of applications: 14.10.2026 | Cost of the application & Registration: Rs.200/-

**K V RANGA REDDY LAW COLLEGE**
(Affiliated to OU & Approved by the BCI)
AV College Campus, Gaganmahal, Hyd-500029 Website: kvrrlawcollege.com, Ph: 040.27600244

**SPOT ADMISSIONS-2026**

The candidates who are allotted to the college have to report on or before 07.10.2026, otherwise his/her admission stands cancelled. The number of candidates not yet reported in the college is LL.B Vacancies: 8, BA LL.B: 4, LL.M (CL):3, LL.M (ITEL):3 (For detailed notification please see: www.kvrrlawcollege.com). The spot admissions will be held for left over seats on 08.10.2026 in the college. Interested candidates with TGLAWCET & PGLCET-2026 may apply with
Online Link: https://lawcetadm.tgche.ac.in/spot/info/?cc=kvrr. And Submit a copy in the college before: 07.10.2026. The candidates have to submit all original certificates, 3 sets of Xerox copies and the Fee on the scheduled dates without fail. Candidates admitted under Spot Admissions will not be eligible for scholarship & Fee Reimbursement.

**K. Vinod Reddy, Correspondent.**

## ఇ-వేలం అమ్మకపు ప్రకటన

(ఇన్సాల్వెన్సీ అండ్ బ్యాంక్రప్టసీ కోడ్, 2016 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు) (రూ.లక్షల్లో)

| లాట్ నెం | బ్యాంక్రప్ట్ పేరు (ప్రస్తుతం ఆ బాధ్యత నుండి విముక్తి పొందారు) | ఆస్తి స్వభావం | ప్రదేశం | ఆస్తుల సంక్షిప్త వివరాలు | రిజర్వ్ ధర | ధరావత్తు |
|---|---|---|---|---|---|---|
| 1. | శ్రీ పర్వత్‌రెడ్డి చక్రధర్ రెడ్డి | వాణిజ్య | మున్సిపల్ నెం.4-1-971 నుండి 974, అబిడ్స్ రోడ్, హైదరాబాద్ | త్రివేణి కాంప్లెక్స్ ప్రాంగణంలోని గ్రౌండ్ ఫ్లోర్‌లో నిర్మించిన 3080 చ.అ.లు (అనగా 513.33 చ.అ.లు) లేదా 286.25 చ.మీ.ల భాగంలో 1/6వ వంతు వాటా, మరియు 12.5 చదరపు గజాల అవిభక్త భూమి వాటా. | 4,84,000/- | 48,400/- |

గమనిక:
1) ఈ ఆస్తి, బ్యాంక్రప్ట్ పేరు (ప్రస్తుతం ఆ బాధ్యత నుండి విముక్తి పొందారు) మరియు మరో నలుగురు సహ-యజమానుల ఉమ్మడి యాజమాన్యంలో ఉంది. ఎస్‌బిఐతో కుదుర్చుకున్న లీజు డీడ్ ప్రకారం వారి లీజు అద్దెల వాటాలు ఉంటాయి.
2) బ్యాంక్రప్ట్ వ్యక్తి యొక్క అవిభక్త 1/6వ వంతు వాటా మాత్రమే అమ్మకానికి పెట్టబడింది. కొనుగోలుదారుడుదానిని ఇతర సహ-యజమానులతో పాటు సహ-యజమానిగా కలిగి ఉంటారు.
3) ఈ ఆస్తి సరిహద్దులు నిర్ధారించబడలేదు, కాబట్టి దీనికి సంబంధించి ప్రత్యేక భౌతిక స్వాధీనం అప్పగించబడదు.
4) ఈ ప్రాంగణం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, త్రివేణి కాంప్లెక్స్ బ్రాంచ్, అబిడ్స్, హైదరాబాద్‌కు **01.01.2026 నుండి 31.12.2030 వరకు** ఐదు సంవత్సరాల కాలానికి లీజుకు ఇవ్వబడింది (లీజు డీడ్ రిజిస్ట్రేషన్‌లో ఉంది), మరియు లీజు అద్దెలను సహ-యజమానులతో పాటు పంచుకుంటున్నారు. ఈ అమ్మకం సదరు లీజుకు లోబడి ఉంటుంది.
5) సేల్ సర్టిఫికెట్ తేదీ నుండి కొనుగోలుదారు అద్దెలో 1/6వ వంతు వాటాకు అర్హులు. అద్దె, సెక్యూరిటీ డిపాజిట్ మరియు ఇతర లీజు నిబంధనలు ఇ-వేలం ప్రక్రియ సమాచార మెమోరాండంలో వెల్లడించబడ్డాయి.
2) ఆసక్తిగల బిడ్డర్లు https://www.bankeauctions.com లోని ఈ-వేలం ప్రక్రియ సమాచార పత్రంను చూడవచ్చు లేదా శ్రీ అట్లూరు సాయి ప్రసాద్ వారిని viceroy.bt@ gmail.com ద్వారా లేదా 9515053040 మొబైల్ నెంబర్ ద్వారా సంప్రదించవచ్చు.
3) ఈఎండి మొత్తాన్ని NEFT/RTGS ద్వారా ఆర్‌బిఎల్ బ్యాంక్ లిమిటెడ్, నార్సింగి బ్రాంచ్ **ఖాతా నెం.409002533187**, IFSC: RATN0000607 వారికి జమ చేయవచ్చు.
4) **బిడ్లు/ఈఎండి సమర్పించడానికి చివరి తేదీ:** 16.10.2026 మరియు **ఈ-వేలం తేదీ:** 23.10.2026 ఉ.11:00 గంటల నుండి మ.13:00 గంటల వరకు.

తేది: 03-10-2026
ప్రదేశం: హైదరాబాద్

సం/- శ్రీ అట్లూరు సాయి ప్రసాద్, బ్యాంక్రప్టసీ ట్రస్టీ
IBBI/IPA-003/IPA-N-00462/2024-2025/14501

---

## భౌతికంగా స్వాధీనతా ప్రకటన

ICICI Bank **బ్రాంచ్ ఆఫీసు:** ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్, 4/10, మైత్రీ టవర్, బొమ్మనహల్లి హోసర్ మెయిన్ రోడ్, బెంగళూరు- 560068.

ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి, ది సెక్యూరిటైజేషన్, రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్సియల్ అసెట్స్& ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు ది సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 3తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని, దిగువ పేర్కొన్న రుణగ్రహీతలకు డిమాండు నోటీసులు జారీచేసి, సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజుల్లోగా నోటీసులో పేర్కొనబడిన మొత్తాలను తిరిగి చెల్లించవలసిందిగా కోరబడినది.
ఆ విధంగా రుణగ్రహీత మొత్తాలను తిరిగి చెల్లించుటలో విఫలం చెందియున్నందున, ఇందుమూలంగా రుణగ్రహీత మరియు సర్వజనులకు ప్రకటన ఇవ్వడమేమనగా, సదరు రూల్స్ యొక్క రూల్ 8తో చదువబడే సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని క్రింది సంతకందారు ఇందు దిగువ పేర్కొన్న తేదీలలో స్వాధీనంచేసుకున్నారు. ప్రత్యేకించి రుణగ్రహీత మరియు సర్వజనులను ఇందుమూలంగా హెచ్చరించడమేమనగా, ఆస్తితో లావాదేవీలు జరుపరాదని మరియు ఆస్తితో ఏవేని లావాదేవీలు జరుపుట అనునది ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ కు చెల్లించుటకులోబడి ఉంటుంది.

| క్ర. సం. | రుణగ్రహీత పేరు/ రుణ ఖాతా నంబరు | ఆస్తి వివరణ/ భౌతిక స్వాధీనతా తేది | డిమాండ్ నోటీసు తేదీ/డిమాండ్ నోటీసులోని మొత్తాలు (రూ) | బ్రాంచ్ పేరు |
|---|---|---|---|---|
| 1. | సంతోష్ ప్రకాష్ కోసూరు/ సాయి దుర్గా కోసూరు/<br>LBHYD00004951033<br>LBHYD00004951034<br>LBHYD00005212135 | "సాయి పూజా రెసిడెన్సీ" లోని గ్రౌండ్ ఫ్లోర్‌లో ఉన్న జి3 నంబర్ గల రెండు పడకగదుల (2BHK) నివాస ఫ్లాట్ - దీని మొత్తం విస్తీర్ణం (కామన్ ఏరియాలతో కలిపి) 1180.0 చదరపు అడుగులు. ఇది సర్వే నంబర్ 404లో (మొత్తం 525.0 చదరపు గజాల విస్తీర్ణంలో) ఉన్న 519.54 చదరపు గజాల (లేదా 434.33 చదరపు మీటర్ల) స్థలంలోని ప్లాట్ నంబర్లు 4 (భాగం) మరియు 5 (భాగం) పై నిర్మించబడింది; దీనికి సంబంధించిన భూమి వాటా 27.0 చదరపు గజాలు (లేదా 22.57 చదరపు మీటర్లు). ఈ ఆస్తి వివరాలు: గ్రామం & గ్రామ పంచాయతీ: దమ్మాయిగూడ, మండలం: కీసర, జిల్లా: మేడ్చల్-మల్కాజిగిరి. సరిహద్దులు - భూమి సరిహద్దులు: ఉత్తరం - 20 అడుగుల వెడల్పు గల రోడ్డు, దక్షిణం - ప్లాట్ నంబర్లు 4 & 5 (భాగాలు), తూర్పు - 15 అడుగుల వెడల్పు గల రోడ్డు, పడమర - ప్లాట్ నంబర్ 3. ఫ్లాట్ సరిహద్దులు: ఉత్తరం - మెట్ల దారి & కారిడార్, దక్షిణం - ఓపెన్ టు స్కై, తూర్పు - ఫ్లాట్ నంబర్ జి2, పడమర - ఓపెన్ టు స్కై / భౌతిక స్వాధీనతా తేదీ: 30-09-2026. | 11/11/2025<br>Rs.<br>22,17,503.00/- | హైదరాబాద్ |

పై పేర్కొన్న రుణగ్రహీతలు/ హామీదారు, ఇందుమూలంగా మొత్తాలను తిరిగి చెల్లించవలసిందిగా ఇందుమూలంగా, 30 రోజుల ప్రకటన ఇవ్వబడుచున్నది, లేనిచో తాకట్టుపెట్టిన ఆస్తులను సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8&9 క్రింది నియమాల ప్రకారం, ఈ నోటీసు ప్రచురించబడిన తేది నుండి 30 రోజులు ముగిసిన తరువాత విక్రయించబడుతుంది.

తేది: 04 అక్టోబర్, 2026
ప్రదేశం: రంగారెడ్డి & హైదరాబాద్

అధీకృత అధికారి
ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ కొరకు

---

## బహిరంగ ప్రకటన

ICICI Bank బ్రాంచ్ కార్యాలయం: ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్, 4/10, మైత్రీ టవర్, బొమ్మనహల్లి హోసూర్ మెయిన్ రోడ్డు, బెంగళూర్-560068.

ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా దిగువ పేర్కొన్న రుణగ్రహీత/లు ఐసిఐసిఐ బ్యాంక్ నుంచి పొందిన రుణాలకు సంబంధించి అసలు మరియు వడ్డీని తిరిగి చెల్లించడంలో విఫలమైన కారణంగా వారి యొక్క రుణాలను నాన్ పెర్ఫామింగ్ అస్సెట్స్ (ఎన్‌పిఎ)గా వర్గీకరించడం జరిగింది. సెక్యూరిటైజేషన్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2) ప్రకారం బ్యాంక్ వారి వద్ద ఉన్న వారి యొక్క చివరిగా తెలిసిన చిరునామాలకు నోటీసు పంపడం జరిగింది. ఏదేమైనప్పటికీ, ఇది వారికి చేరకపోయిన కారణంగా ఈ బహిరంగ ప్రకటన ద్వారా తెలియజేయనైనది.

| క్ర. సం. | రుణగ్రహీత/ సహ-రుణగ్రహీత/ హామీదారుడు పేరు/ (రుణ ఖాతా నెంబర్) & చిరునామా | ఎన్‌ఫోర్స్ చేయాల్సిన సెక్యూర్డ్ ఆస్తి యొక్క వివరాలు | నోటీసు పంపిన తేదీ/ నోటీసు తేదీ నాటికి బకాయి ఉన్న మొత్తం | ఎన్‌పిఎ తేది |
|---|---|---|---|---|
| 1. | ఇన్ఫినిటీ సొల్యూషన్స్, దీన్ని రిప్రెజెంట్ చేస్తున్న యజమాని: పెనుమాక సతీష్, 1-5-55/1/ఎ, మారుతీ నగర్, హనుమాన్ టెంపుల్ ఎదురుగా, కొత్తపేట్, సరూర్‌నగర్ మండలం, హైదరాబాద్, కెవి రంగారెడ్డి, తెలంగాణ, హైదరాబాద్-500035/ '111805500348 | (లోన్ డాక్యుమెంట్‌లో పొందుపర్చిన వివరాల ప్రకారం/ ఆస్తి పత్రాల్లోని వివరాల ప్రకారం ఇంటినెం.1-5-681 (పిటిఐఎన్ నెం.1030102742), ఫ్లాట్ నెం.3 యొక్క మధ్య భాగం, గ్రౌండ్ మరియు మొదటి అంతస్తులు, సర్వే నెంబర్లు50& 64, విస్తీర్ణం 105.00చ.గ. లేదా 87.88చ.మీ. దీని యొక్క ఫ్లింత్ ఏరియా 600చ.అ. ఆర్‌సీసీతో కూడిన నిర్మాణం, బ్లాక్ నెం.5, న్యూమారుతీ నగర్, కొత్తపేట్ గ్రామం, ఉప్పల్ మండలం, జిహెచ్ఎంసి పరిధి, సరూర్‌నగర్ సర్కిల్, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా, తెలంగాణ-500062 మరియు హద్దులు: షేక్ షరీఫ్ ద్వారా ఆర్జితమైనది, (విస్తీర్ణం 105.00చ.గ. లేదా 87.88చ.మీ. దీని యొక్క ఫ్లింత్ ఏరియా 600చ.అ. ఉత్తరం: జి.రామారావుకు చెందిన ఇంటి నెం.1-5-680, దక్షిణం: డి.పద్మ అలియాస్ మంగమ్మకు చెందిన ఇంటి నె ం.1-5-682, తూర్పు: వి.కనకమ్మకు చెందిన నివాసం, పడమర: 30 అడుగుల వెడల్పు రోడ్డు. | August 02,2026<br>Rs.<br>24,02,496.93/- | 04-Jun-2026 |
| 2. | చార్మినార్ అండ్ కంపెనీ, దీన్ని రిప్రెజెంట్ చేస్తున్న యజమాని: అబ్దుల్లా మొహమ్మద్, 8-3-8/ఎ, ఎన్ఎ, మైలార్‌దేవ్‌పల్లి, హైదరాబాద్, హైదరాబాద్, తెలంగాణ, హైదరాబాద్-500053/ 500053/ '752605500062 | (లోన్ డాక్యుమెంట్‌లో పొందుపర్చిన వివరాల ప్రకారం/ ఆస్తి పత్రాల్లోని వివరాల ప్రకారం ఇంటి నెం.18-2-41 స్థలం యొక్క విస్తీర్ణం 65 చ.గ.లు లేదా54 చ.మీ.లు సర్వే నెం.284/2/3, చాంద్రాయణగుట్ట క్రాస్ రోడ్స్, హైదరాబాద్, తెలంగాణ రాష్ట్రం-500005, సదరు ఆస్తి అబ్దుల్లా మొహమ్మద్ పేరిట ఉన్నది (విస్తీర్ణం 65చ.గ.లు లేదా 54చ.మీ.లు) ఉత్తరం: పొరుగువారి నివాసం, దక్షిణం: రోడ్డు, తూర్పు: రోడ్డు, పడమర:ఇంటి నెం.18-2-41 యొక్క పోర్షన్ | August 28, 2026<br>Rs.<br>1,30,27,575.00 | 05-Dec-2025 |
| 3. | శ్రీ కృష్ణ ట్రేడింగ్ కంపెనీ, దీన్ని రిప్రెజెంట్ చేస్తున్న యజమాని:బోడ హర్ష వర్ధన్ అనిల్ రెడ్డి భవనం నెం.2-6, సర్వే నెం.105/ఎఫ్, కొంపల్లి గ్రామం, గ్రౌండ్ ఫ్లోర్, కుతుబుల్లాపూర్, హైదరాబాద్-500014/ '180705001127 | ఆస్తి చిరునామా1: ఆస్తికి సంబంధించి ప్లాట్ నెంబర్లు 45, ఎంఐజి కేటగిరి, తానాషా నగర్ రెసిడెన్షియల్ ఏరియా, పోకలవాడ గ్రామం, మణికొండ మున్సిపాలిటీ, గండిపేట్ మండలం, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ రాష్ట్రం మరియు హద్దులు: విస్తీర్ణం 261.66చ.గ.లు లేదా 218.78చ.మీ.లు. సరిహద్దులు: ఉత్తరం:ప్లాట్ నెంబర్ 44ఎంఐజి, దక్షిణం: ప్లాట్ నెంబర్లు 46 ఎంఐజి, తూర్పు:ప్లాట్ నెంబర్లు 52ఎంఐజి, పడమర: 33' వెడల్పు రోడ్డు. ఆస్తి చిరునామా2: ఆస్తికి సంబంధించి ఫ్లాట్ నెంబర్ 401, మున్సిపల్ నెం.10-5-1/2/401 (పిటిఐఎన్ నెం.1071016091), నాలుగో అంతస్తు, "స్కిల్ రెసిడెన్సి" విస్తీర్ణం 1375చ.అ. (కామన్ ఏరియాస్‌తో కలుపుకొని) మరియు పార్కింగ్ ఏరియా 120చ.అ. రెండింటిని కలుపుకొని అవిభాజ్యమైన స్థల విస్తీర్ణంలో వాటా 36చ.గ.ల మొత్తం విస్తీర్ణం 900చ.గ. ప్రెమిసెస్ యొక్క మున్సిపల్ నెం.10-5-1/2, మాసబ్ ట్యాంక్, హైదరాబాద్, టిఎస్ మరియు హద్దులు: విస్తీర్ణం 1375చ.అ. (కామన్ ఏరియాస్‌తో పాటుగా) మరియు పార్కింగ్ ఏరియా విస్తీర్ణం 120చ.అ. రెండింటిని కలుపుకొని స్థలం యొక్క విస్తీర్ణంలో వాటా 36చ.గ. మొత్తం విస్తీర్ణం 900చ.గ. హద్దులు: ఉత్తరం: ఓపెన్ టు స్కై, పొరుగువారు, దక్షిణం: మెట్లు& అంతర్గత లాబీ, తూర్పు: ఫ్లాట్ నెం.402, పడమర: రోడ్డు వైపునకు ఓపెన్ టు స్కై. | August 28, 2026<br>Rs.<br>2,02,53,473.67 | 08-Nov-2025 |
| 4. | స్టీల్ అండ్ సిమెంట్ హౌస్, దీన్ని రిప్రెజంట్ చేస్తున్న పార్ట్‌నర్స్: సయ్యద్ అహ్మద్ ముక్రముద్దీన్, కహెకషన్ సుల్తానా& సయ్యద్ అహ్మద్ హకీముద్దీన్, 4-1-137/ 1, ప్లాట్ నెం.49, ద్వారకా నగర్, బండ్లగూడ, హైదరాబాద్, తెలంగాణ, హైదరాబాద్-500008/ 500008/ '024505004568 | ఆస్తి చిరునామా 1: ఆస్తికి సంబంధించి ఫ్లాట్ నెం.101, మొదటి అంతస్తు, దీని యొక్క ఫ్లింత్ ఏరియా 1341చ.అ.(కామన్ ఏరియా& కారు పార్కింగ్) అవిభాజ్యమైన స్థలం యొక్క విస్తీర్ణంలో వాటా 32.18చ.గ. ప్లాట్ నెం.263, బ్లాక్-బి, సర్వే నెంబర్లు 96/2& 96/3, మొత్తం విస్తీర్ణం 300.00చ.గ. "ఆశియానా నిజాం" పి& టి కాలనీ, బండ్లగూడ జాగిర్ గ్రామం మరియు గ్రా మపంచాయతీ, గండిపేట్ మండలం, రంగారెడ్డి జిల్లా, టిఎస్-500075, మరియు హద్దులు: ఉత్తరం: ఓపెన్ టు స్కై, దక్షిణం: ఓపెన్ టు స్కై, తూర్పు:ఓపెన్ టు స్కై, పడమర: లిఫ్టు, కారిడార్& మెట్లు, ఆస్తి చిరునామా-2: ఆస్తికి సంబంధించి ఫ్లాట్ నెం.102, మొదటి అంతస్తు, దీని యొక్క ఫ్లింత్ ఏరియా 1333చ.అ.(కామన్ ఏరియా& కారు పార్కింగ్) అవిభాజ్యమైన స్థలం యొక్క విస్తీర్ణంలో వాటా 31.99చ.గ. ప్లాట్ నెం.263, బ్లాక్-బి, సర్వే నెంబర్లు 96/2& 96/3, మొత్తం విస్తీర్ణం 300.00చ.గ. "ఆశియానా నిజాం" పి& టి కాలనీ, బండ్లగూడ జాగిర్ గ్రామం మరియు గ్రా మపంచాయతీ, గండిపేట్ మండలం, రంగారెడ్డి జిల్లా, టిఎస్-500075, మరియు హద్దులు: ఉత్తరం: ఓపెన్ టు స్కై, దక్షిణం: ఓపెన్ టు స్కై, తూర్పు: లిఫ్టు, కారిడార్& మెట్లు, పడమర: ఓపెన్ టు స్కై. | August 31,2026<br>Rs.<br>25,76,360.46/- | 19-Apr-2026 |
| 5. | సోలార్ డిస్ట్రిబ్యూటర్స్, దీన్ని రిప్రెజెంట్ చేస్తున్న పార్ట్‌నర్‌షిప్ నీలం సింగ్, సమీర్ సింగ్ & సాహిల్ సింగ్, 1/8/31 నుంచి 41, కిషన్ క్లాసిక్ రెసిడెన్సి, పిజి రోడ్డు, సికింద్రాబాద్, హైదరాబాద్, తెలంగాణ, హైదరాబాద్-500003/ '333405000394 | (లోన్ డాక్యుమెంట్‌లో పొందుపర్చిన వివరాల ప్రకారం/ ఆస్తి పత్రాల్లోని వివరాల ప్రకారం ఫ్లాట్‌తో పాటుగా నెం.జి-1, గ్రౌండ్ ఫ్లోర్, మల్టిస్టోరిడ్ భవనం, కిరణ్ క్లాసిక్ "రెసిడెన్సి" ప్లాట్ నెం.37పై చేపట్టబడిన నిర్మాణం, 138భాగం, (కొత్త నెం.1-8-31 నుంచి 41 మరియు 131 నుంచి 143), బాపు బాగ్, పిజి రోడ్డు, సికింద్రాబాద్, విస్తీర్ణం 2808చ.అ. నిర్మిత విస్తీర్ణంతో పాటుగా రెండింటిని కలుపుకొని అవిభాజ్యమైన స్థలం యొక్క విస్తీర్ణంలో వాటా 80చ.గ. మొత్తం విస్తీర్ణం 400చ.గ. తెలంగాణ-500003 మరియు హద్దులు: సదరు ఆస్తి నీలం సింగ్ ద్వారా ఆర్జితమైనది, సమీర్ సింగ్, సాహిల్ సింగ్ ( విస్తీనర్ణం 2808చ.అ. నిర్మిత విస్తీర్ణం రెండింటిని కలుపుకొని అవిభాజ్యమైన స్థలం యొక్క విస్తీర్ణంలో వాటా 80చ.గ. మొత్తం విస్తీర్ణం 400చ.గ. ఉత్తరం: ప్లాట్ నె ం.36, దక్షిణం: పబ్లిక్ రోడ్డ & మెట్లు, లిఫ్టు, తూర్పు: పబ్లిక్ రోడ్డు, పడమర: ప్లాట్ నెం.38. | August 25, 2026<br>Rs.<br>1,82,99,827.62/- | 08-Jun-2026 |
| 6. | సహస్ర ఫీడ్స్ అండ్ ఇండస్ట్రీ కంపెనీ, దీన్ని రిప్రెజెంట్ చేస్తున్న యజమానులు :జయ ప్రసాద్ ఆకుమర్తి& గానుపల్లి లీనా, ఇంటి నెం.6-3-609/117, పై అంతస్తులు, అభి సాయి క్లినిక్, ఆనంద్ నగర్ కాలనీ, ఖైరతాబాద్, హైదరాబాద&, కెవి రంగారెడ్డి, తెలంగాణ, హైదరాబాద్-500032/ 500032/ '000805024226 | (లోన్ డాక్యుమెంట్‌లో పొందుపర్చిన వివరాల ప్రకారం/ ఆస్తి పత్రాల్లోని వివరాల ప్రకారంఇంటి నెం.8-1-284/ ఓయూ/667, పిటిఐఎన్ నెం.1100860755, గ్రౌండ్, మొదటి, రెండో మరియు మూడో అంతస్తులు, ప్లాట్ నెం.667, సర్వే నెం.320/1/ఎ, 320/1/ఎఎ, 320/2, 324, 326/1& 2, విస్తీర్ణం 178.95చ.గ. లేదా 150చ.మీ. ఆమోదిత లేఅవుట్ ఉస్మానియా యూనివర్సిటీ ఎంప్లాయిస్ కో-ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ లిమిటెడ్, షేక్‌పేట్ గ్రామం, హైదరాబాద్, తెలంగాణ రాష్ట్రం-500032 మరియు హద్దులు: సదరు ఆస్తి జయ ప్రసాద్ ఆకుమర్తి ద్వారా ఆర్జితమైనది, (విస్తీర్ణం 178.95చ.గ.లు లేదా 150చ.మీ.లు) ఉత్తరం: ప్లాట్ నెం.666, దక్షిణం: ప్లాట్ నెం.668, తూర్పు:33'-0" వెడల్పు రోడ్డు, పడమర: ప్లాట్ నెం.674. | August 05,2026<br>Rs.<br>66,34,483.00/- | 06-May-2026 |
| 7. | శ్రీ భవాని ఇన్‌ఫ్రా ప్రాజెక్ట్స్, దీన్ని రిప్రెజెంట్ చేస్తున్న పార్ట్‌నర్‌షిప్ మంజు కమ్లేకర్, సారికా బండ, సత్యనారాయణ కమ్లేకర్& గోవింద్‌రాజ్ బండల, 4-6-509, కోఠి, హైదరాబాద్, ఇసామియా బజార్, హైదరాబాద్, హైదరాబాద్, తెలంగాణ, హైదరాబాద్-500027/ '024205008134 | (లోన్ డాక్యుమెంట్‌లో పొందుపర్చిన వివరాల ప్రకారం/ ఆస్తి పత్రాల్లోని వివరాల ప్రకారం మున్సిపల్ పరిధిలోని నివాసం నెం.13-3-871 మరియు 13-3-870 భాగం, విస్తీర్ణం 217చ.గ. లేదా 181.43చ.మీ. జియాగూడ, హైదరాబాద్, తెలంగాణ-500006, ఇది స్పష్టంగా చూపబడింది మరియు ప్లాన్‌ప్రకారం ఎరుపు వర్ణంలో డెలినేట్ చేయబడింది, సదరు ఆస్తి సత్యనారాయణ కమలేకర్ ద్వారా ఆర్జితమైనది, (విస్తీర్ణం 217చ.గ. లేదా 181.43చ.మీ. ఉత్తరం: వీధి, దక్షిణం: పొరుగువారి నివాసం, తూర్పు: రోడ్డు, పడమర:ఇంటి నెం.13-3-870 భాగం. | August 18, 2026<br>Rs.<br>40,24,247.00/- | 06-Jun-2026 |

సబ్‌స్టిట్యూటెడ్ విధానాల ద్వారా నోటీసులు పంపేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవడం జరిగింది. పైన పేర్కొన్న రుణగ్రహీత/లు)/ మరియు/లేదా వారి యొక్క హామీదారులకు (వర్తింపదగినట్టయితే) ఇందుమూలంగా కోరడమేమనగా నోటీసు ప్రకటన తేదీ నుంచి బకాయి ఉన్న మొత్తాన్ని 60 రోజుల్లోపు తిరిగి చెల్లించాలి, ఒకవేళ నిర్దిష్ట గడువులోపు బకాయిలను తిరిగి చెల్లించడంలో విఫలమైనట్టయితే సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని నిబంధనల ప్రకారం తదుపరి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేయనైనది.

తేది: 04, అక్టోబర్, 2026
ప్రదేశం: హైదరాబాద్

అధీకృత అధికారి
ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ కొరకు

---

**BHASKAR PHARMACY COLLEGE (BPCP)**
(Sponsored by J.B. Educational Society) (Approved by PCI New Delhi & Affiliated to JNTUH)
Bhaskar Nagar, Yenkapally (V), Moinabad (M), R.R.Dist, Hyderabad- 500 075.
Ph: 8919588439. Website: www.bpc.edu.in

**SPOT ADMISSION TGEAPCET - 2026**

Eligible Candidates who have not taken admission anywhere so far seeking admission in to 1st year in B.Pharm & Pharm.D branches can attend Spot Admission with all the original certificates on 05-10-2026 at 10.00 am in the college campus. Selected candidate, have to pay Rs.71,500/- & 86,400/- respectively + Admission Fee + Processing fee of Rs 1,300/- for TGEAPCET qualified students and Rs. 2,100/- for non-qualified students has to be paid as per the guidelines of the Convenor, TGEAPCET -2026.
Note: Fee Reimbursement is not applicable for spot admissions.

Sd/-
PRINCIPAL

**SAROJINI NAIDU VANITA PHARMACY MAHA VIDYALAYA (Co-Ed.)**
(Sponsored by the Exhibition Society) (Affiliated to Osmania University, Approved by PCI
UGC AUTONOMOUS INSTITUTION | NBA ACCREDITED B. PHARMACY COURSE
NAAC Accredited with A+ Grade | NABET-QCI Rated with A Grade- B.Pharmacy
H.No.12-5-31& 32,Vijayapuri colony, Tarnaka, Secunderabad
Ph.040-27002221, 9248077972, www.snvpharmacycollege.com, Email ID snvpmv_2006@rediffmail.com

**ADMISSION NOTIFICATION – B. Pharmacy & Pharm. D (CATEGORY-B) SEATS FOR THE YEAR - 2026-2027**

| COURSE | Intake | B-Category | Tuition Fee |
|---|---|---|---|
| B. Pharmacy | 100 | 30 | Rs.1,00,000/- |
| Pharm .D | 30 | 09 | Rs.1,08,000/- |

Applications form can be downloaded from website or obtained free of cost from the college office. The filled in application with supporting documents can be sent to college email or can be submitted in college office on all working days from 9.30 a.m. to 5.00 p.m. The last dated for application form submission is **14.10.2026**. The eligibility for admission will be as per the rules of TGCHE.

Sd/- B. Hanumanth Rao, Hon. Secretary

**JBR ARCHITECTURE COLLEGE**
HYDERABAD
Sponsored by JOGINPALLY B.R. EDUCATIONAL SOCIETY
(Approved by COA, Affiliated to JNAFAU)
Bhaskar Nagar, Yenkapally (V), Moinabad (M), R.R. Dist-500 075.
Ph:08413-235242 / 9121155517 / 9121155518, Email: jbrarchitecture@jbgroup.org.in

**NOTIFICATION FOR ADMISSIONS INTO M.ARCH (Environmental Design) & M.ARCH (Interior Design)-2026 UNDER THE B-CATEGORY and SPOT ADMISSIONS For the academic year 2026-27.**

Applications are invited from candidates qualified in GATE-2026 / TGPGECET-2026 / PGETA-2026, with eligibility of B.Arch from a recognized University as per the Council of Architecture (COA), New Delhi , who have not taken admission anywhere so far, for admission into M.ARCH (Environmental Design)) & M.ARCH (Interior Design) under **B-CATEGORY and SPOT ADMISSION for 2026-27.** The Candidates are required to bring all original certificates and two sets of Xerox copies and 2 photographs to the above mentioned college premises. On selection they have to pay the prescribed fee. The last date for admissions is **10-10-2026**. The admissions are subject to ratification by CONVENER, TGPGECET-2026 admissions.

PRINCIPAL